This Question Paper contains 4 Printed Pages.

**22T(A)**

# SOCIAL STUDIES, Paper-II

*(Telugu version)*

**Parts A and B**

**Time : 2½ Hours]** **[Maximum Marks : 50**

**సూచనలు :**

1. ***Part-A*** ప్రశ్నలకు సమాధానములు ప్రత్యేక జవాబు పత్రములో వ్రాయవలెను.
2. ***Part-B*** లోని ప్రశ్నలకు సమాధానములు ఆ ప్రశ్న పత్రంలోనే వ్రాయవలెను మరియు దానిని ***Part-A*** జవాబు పత్రానికి జత చేయవలెను.
3. ***Part-A*** లోని ప్రపంచ మ్యాప్‌ను జవాబు పత్రమునకు జత చేయవలయును.

---

## Part-A

***Time : 2 Hours*** ***Marks : 35***

### SECTION - I

*5×2=10*

**సూచనలు :** 1. ప్రతి గ్రూపు నుండి **రెండింటికి** తక్కువ లేకుండా ఏవైనా **ఐదు** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు **రెండు** మార్కులు.

**GROUP - A**

1. [redacted] 4 ఉద్యమం' గూర్చి రాయండి.

2. క్రింది విషయాన్ని చదివి, అర్థం చేసుకొని ప్రశ్నకు సమాధానం రాయండి.

    ఐక్యరాజ్యసమితి శాశ్వత శాంతి, మానవ అభివృద్ధి అన్న రెండు ఉద్దేశాలతో ఏర్పడింది. ఆదే సమయంలో అది దేశాల స్వయంప్రతిపత్తిని గుర్తించి ప్రపంచశాంతికి ముప్పు లేదా తీవ్ర మానవహక్కుల ఉల్లంఘన వంటి సందర్భాల్లో తప్పించి దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోనని మాట ఇచ్చింది.

    **ప్రశ్న :** ఐక్యరాజ్యసమితి ఉద్దేశాలపై వ్యాఖ్యానించండి.

3. అమెరికా పౌరహక్కుల ఉద్యమానికి గల కారణాలేమిటి?

4. ప్రక్క పటాన్ని పరిశీలించి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

    **ప్రశ్నలు :**

    (A) భారతదేశ ఈశాన్య సరిహద్దు దేశాలు రెండింటిని పేర్కొనండి.

    (B) భారతదేశంతో సముద్రతీర సరిహద్దు గల దేశాలు రెండింటిని పేర్కొనండి.



## GROUP - B

5. 42వ రాజ్యాంగ సవరణ ఉద్దేశాలు ఏమిటి?

6. ప్రస్తుత ప్రభుత్వాలు ప్రారంభించిన ప్రజా సంక్షేమ పథకాల గురించి వ్రాయుము.

7. సమాచార హక్కు చట్టం గూర్చి సంక్షిప్తంగా రాయండి.

8. ఈ క్రింది సమాచారాన్ని చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1980లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వచ్చింది. వెంటనే తొమ్మిది రాష్ట్రాలలోని కాంగ్రెసేతర, జనతా ప్రభుత్వాలను రద్దుచేసి జనతా పార్టీ రీతిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించింది. తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లలో మినహాయించి మిగిలిన అన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ విజయం సాధించింది.

**ప్రశ్నలు :** (A) 1980కు ముందు ఏ పార్టీ అధికారంలో ఉంది?

(B) ఏ రెండు రాష్ట్రాలలో కాంగ్రెస్ ఓడిపోయింది?

## SECTION - II

*4×1=4*

**సూచనలు :** 1. క్రింది ఆరు ప్రశ్నలలో ఏవేని **నాలుగు** ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యములలో సమాధానములు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు **ఒక** మార్కు.

9. హిందూ మహాసభ, ఆర్.ఎస్.ఎస్.లు ఏ మార్గం తీసుకురావాలని అభిప్రాయపడ్డాయి?

10. క్రింద ఇవ్వబడిన బార్ గ్రాఫ్‌ను పరిశీలిస్తే, ఏ దేశాల మధ్య ఆయుధ పోటీ పెరిగినట్లు తెలుస్తుంది?

**గ్రాఫ్ : ఆయుధ పోటీ**




*1880-1914 మధ్య ప్రధాన ఐరోపా దేశాలైన జర్మనీ, ఆస్ట్రియా-హంగేరీ, బ్రిటన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్‌ల సైనిక ఖర్చు*

11. NATO ను విస్తరించండి.

12. ప్రచ్ఛన్న యుద్ధం అనగా ఏమిటి?

13. రాజ్యాంగంలో కల్పించిన సామాజిక మార్పునకు దోహదం చేసే అంశాలు ఏవి?

14. ప్రాంతీయ రాజకీయ పార్టీలకు రెండు ఉదాహరణలీయండి.

## SECTION - III

*4×4=16*

**సూచనలు :** 1. ప్రతి విభాగం నుండి రెండేసి ప్రశ్నలకు తగ్గకుండా **నాలుగు** ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.
2. ప్రతి ప్రశ్నకు **నాలుగు** మార్కులు.

### GROUP - A

**15.** వర్సయిల్స్ ఒప్పందంలోని నిబంధనలు ఏవి? రెండవ ప్రపంచ యుద్ధానికి వర్సయిల్స్ ఒప్పందం ఎంతవరకు కారణమయినదో వివరించండి.

**16.** 'నేడు ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలలో ముఖ్యమైనది పర్యావరణ కాలుష్యం.' నైజీరియాలోని నైజర్ డెల్టాను ఉదాహరణగా తీసుకొని, పర్యావరణ కాలుష్యానికి కారణాలు నాల్గింటిని మరియు కాలుష్య ఫలితాలు నాల్గింటిని పేర్కొనండి.

**17.** 1967 ఎన్నికల తరువాత రాజకీయ వ్యవస్థలో వచ్చిన ముఖ్యమైన మార్పులు ఏవి?

**18.** భారతదేశ విభజనకు దారి తీసిన వివిధ కారణాల జాబితాను తయారు చేయండి.

### GROUP - B

**19.** సామాజిక ఉద్యమాల మౌలిక అంశాల విశిష్టతను ప్రశంసిస్తూ ఒక వ్యాసం రాయండి.

**20.** భారత సమాఖ్య వ్యవస్థ లక్షణాలు వివరించండి.

**21.** క్రింది గ్రాఫ్‌ను పరిశీలించి దిగువన యివ్వబడిన ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.




గ్రాఫ్ : అమెరికా, రష్యాల వద్ద అణ్వాయుధ నిల్వలు

**ప్రశ్నలు :**
(*i*) 1955-1975 మధ్య కాలంలో ఏ దేశం ఎక్కువ ఆయుధ నిల్వలు కలిగి ఉంది?
(*ii*) 1965లో అమెరికా కలిగి ఉన్న అణ్వాయుధాల సంఖ్య ఎంత?
(*iii*) రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచ దేశాలు రెండు శిబిరాలుగా విడిపోవడానికి దారితీసిన పరిస్థితులేమిటి?
(*iv*) 1990 తరువాత దేశాల అణ్వాయుధ నిల్వలు తగ్గిపోవటానికి గల కారణమేమిటి?

**22.** మైరా పైబీ ఉద్యమం గూర్చి వివరించండి.

## SECTION - IV

$5 \times 1 = 5$

**సూచన :** మీకివ్వబడిన **భూపటం** పటంలో ఏదేని గ్రూపు నుండి **5** దేశాలు/ప్రాంతాలను గుర్తించండి.

23. GROUP - A

1. టర్కీ
2. ఫ్రాన్స్
3. అమెరికా సంయుక్త రాష్ట్రములు
4. బంగ్లాదేశ్
5. మధ్యధరా సముద్రం

**లేదా (OR)**

GROUP - B

1. రష్యా
2. ఆస్ట్రియా
3. నేపాల్
4 మాస్కో
5 మెక్సికో